విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి రూరల్, జనవరి 13 : జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మార్చి 2023 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎస్సెస్సీలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ప్రశంసాపత్రాలతోపాటు రూ. ఐదు వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. కలెక్టర్ సొంత డబ్బులతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిట్టు విఠల్‌రావు, జిల్లా, యునిట్ కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన అఖండ హరినామ సప్తాహం

నస్రుల్లాబాద్, జనవరి 13 : మండల కేంద్రంలో వారం రోజులుగా కొనసాగిన అఖండ హరినామ సప్తాహం శనివారం ముగిసింది. ఈ సందర్భగా భజనలు, కీర్తనలు, కాకడ హారతి కార్యక్రమాలు చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వార్కారీలు, భక్తులు పాల్గొన్నారు.

నాగేశ్వర ఆలయానికి విరాళం అందజేత

నస్రుల్లాబాద్, జనవరి 13 : మండల కేంద్రంలో పునర్నిర్మాణం చేపట్టిన నాగేశ్వర ఆలయానికి బీర్కూర్ గ్రామానికి చెందన ప్రభుత్వ ఉద్యోగి మద్నూర్ గోపాల్, కవిత శనివారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.21,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు కొట్టూరి ప్రవీణ్, సంతోష్‌గుప్తా, జగదీశ్, సంతోష్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

నస్రుల్లాబాద్, జనవరి 13 : మండలంలోని దామరంచ గ్రామ శివారులోని మంజీరా నదిలో ఎటాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఆర్ఐ సురేందర్‌రెడ్డి తెలిపారు. వాహనాన్ని బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై
టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి
ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

బాన్సువాడ రూరల్, జనవరి 13 : బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపు తండా అటవీ శివారులో పేకాటస్థావరంపై శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పేకాడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.38,100 నగదు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. పేకాడుతున్నారని పక్కా సమాచారం మేరకు కామారెడ్డి టాస్క్‌ఫోర్స్ పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేసినట్లు వెల్లడించారు. పేకాడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

అయోధ్య పూజిత అక్షింతల పంపిణీ



బీబీపేటలో అయోధ్య పూజిత అక్షింతలను స్వీకరిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

అక్కాపూర్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

బీబీపేట్/మాచారెడ్డి/గాంధారి, జనవరి 13 : బీబీపేట్ మండల కేంద్రంతోపాటు జనగామ, మాందాపూర్, యాడారం, తుజాల్‌పూర్, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్ తదితర గ్రామాల్లో శనివారం శ్రీరామ జన్మభూమి తీర్థ కమిటీ సభ్యులు అయోధ్య పూజిత అక్షింతలను ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. బీబీపేట్ పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సదర్ సంఘం పెద్దలు అయోధ్య పూజిత అక్షింతలను తీసుకొని ఆయా వార్డుల్లో అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, శ్రీరామ జన్మభూమి తీర్థ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సదర్ సంఘం పెద్దలు, సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామంలో అయోధ్య పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. ర్యాలీగా ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గాంధారి మండలంలోని సోమారంతండాలో అయోధ్య పూజిత అక్షింతలను తండావాసులు ఇంటింటికీ వితరణ చేశారు. తండాలోని హనుమాన్ ఆలయంలో అక్షింతలకు వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బృందాలుగా ఏర్పడి తండాలోని ప్రతి ఇంటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాహనదారులు రాయితీని
సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట్, జనవరి 13 : రాజంపేట మండలం బస్వన్నపల్లి శివారులో ఏఎస్సై గంగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శనివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై గంగారెడ్డి వాహనదారులకు పెండింగ్ చలాన్‌లపై ప్రభుత్వం ప్రకటించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాహనాలపై ఉన్న చలాన్లను గడువులోగా చెల్లించి రాయితీని పొందాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలను గుర్తించి జరిమానా విధించామన్నారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్‌బెల్టు ధరించాలని ఏఎస్సై సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై గంగారెడ్డి పోలీసు సిబ్బంది కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

క్రీడలతో మానసికోల్లాసం

బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి

బాన్సువాడ టౌన్, జనవరి 13 : క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందని బాన్సువాడ డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి అన్నారు. బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈఆర్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం స్థానిక నాయకులతో కలిసి డీఎస్పీ ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజుల్లో యువకులు టీవీ, ఫోన్లకు బానిసలవుతున్నారని అన్నారు. ఇది రాబోయే తరాలకు చెడు సంకేతమని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను ఆరుబయట, మైదానాల్లో ఆడే ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. బాన్సువాడ యువకుల కోసం ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మహేందర్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో నాయకులు, యువకులు పాల్గొన్నారు.

రాంపూర్ తండాలో..

బాన్సువాడ రూరల్, జనవరి 13 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని రాంపూర్ తండాలో క్రికెట్ టోర్నీ ప్రజాప్రతినిధులు శనివారం ప్రారంభించారు. వైస్ ఎంపీపీ హరిసింగ్ స్థానిక సర్పంచ్ లలితతో కలిసి దుర్గామాత చిత్రపటానికి పూజలు నిర్వహించి క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలను విజయవంతం చేయాలని కోరారు. టోర్నమెంట్‌లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.8వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.4వేలు నగదుతోపాటు మెమెంటోలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, తండా పెద్దలు అంబర్‌సింగ్, గోప్యా నాయక్, శ్రీనునాయక్, ఫకీరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

బాన్సువాడ, జనవరి 13 : బాన్సువాడలోని డీఎస్పీ కార్యాలయంలో మైనార్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను డీఎస్పీ జగన్నాథరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మైనార్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాన్సువాడ అధ్యక్షుడు వాహాబ్ , కార్యదర్శి హాజీ, కోశాధికారి అబ్దుల్ రజాక్, అసోసియేట్ అధ్యక్షుడు ఖలీల్ హైమద్, సభ్యులు కలీం, ఆమేర్, రజాక్ తదితరులు ఉన్నారు. బాన్సువాడలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప ఆలయ కమిటీ, గురుస్వాములు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్‌రెడ్డి, నర్సింహాచారి, కొత్తకొండ భాస్కర్, మొగులయ్య, మల్లికార్జున్, నారాయణరెడ్డి ఉన్నారు.

గర్గుల్‌లో దంతవైద్య శిబిరం

గర్గుల్ గ్రామంలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కామారెడ్డి రూరల్, జనవరి 13 : కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో నిమ్మాస్ డెంటల్ క్లీనిక్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ రవితేజగౌడ్ హాజరయ్యారు. సుమారు 300 మంది గ్రామస్తులు దంతవైద్య శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అభిషేక్ రెడ్డి, యేసు స్వామి, ప్రవీణ్‌స్వామి, సత్యనారాయణ, సాయిలు, రాజాగౌడ్, రమేశ్‌గౌడ్, నర్సింహులు, నారాయణ, ఆర్.ప్రసాద్, రవీందర్‌రెడ్డి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

నేడు లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

దోమకొండ, జనవరి 13 : మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన అనంతరం ఉదయం 11.15 గంటలకు గోదాదేవి, రంగనాయకుల కల్యాణోత్సవం, ఒడి బియ్యం, తీర్థప్రసాదల వితరణ ఉంటుందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొంటారని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి చక్రతీర్థం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు. దైవకార్యంలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత

రామారెడ్డి, జనవరి 13: పలువురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు శనివారం అప్పగించామని పోలీసులు తెలిపారు. లింగాల కౌసల్య, తోట నితీశ్, బలగడుగుల రామయ్య తమ సెల్‌ఫోన్లను ఇటీవల పోగొట్టుకున్నారు. పూర్తి వివరాలతో రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫోన్ల ఆచూకీ గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. వాటిని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్సై

చద్మల్ తండాలో లక్ష్మమ్మ జాతర

గాంధారి, జనవరి 13: మండలంలోని చద్మల్ తండాలో మూడు రోజులపాటు నిర్వహించే లక్ష్మమ్మ జాతర శనివారం ప్రారంభమైంది. మధుర లంబాడాల ఆరాధ్య దైవం లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ప్రతి సంవత్సరం సంకాంత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించడం ఆనవాయితీ. శనివారం ప్రారంభమైన జాతరకు తండా వాసులతోపాటు చుట్టు పక్కల తండాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పరిసరాల్లో దుకాణా సముదాయలు వెలిశాయి. జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ ప్రేమ్‌సింగ్ తెలిపారు.

ఉత్సవాల కోసం పూలదండలను సిద్ధం చేస్తున్న తండావాసులు

సంక్రాంతి పండుగకు జోరుగా ఏర్పాట్లు

ఎల్లారెడ్డిలో ఏర్పాటు చేసిన రంగులు విక్రయించే దుకాణాలు

పతంగులను పంపిణీ చేస్తున్న గ్లోబల్ యూత్ అధ్యక్షుడు మహమూద్

ఎల్లారెడ్డి, జనవరి 13: మకర సంక్రాంతి పండుగ కోసం అవసరమైన రంగులు, పతంగుల విక్రయాలు జోరందుకున్నాయి. పండుగకు ముందుగానే ఎల్లారెడ్డి పట్టణంలో వారం రోజులుగా రోడ్లపై రంగుల అమ్మకాలు పెరిగాయి. విద్యార్థులకు సెలవులు రావడంతో పతంగులు, మాంజాలు కొనుగోలు చేస్తున్నారు. ఇండ్లలో మహిళలు పండి వంటల తయారు చేస్తూ బిజీగా ఉండగా.. పిల్లలు గాలిపటాలను ఎగురవేస్తున్నారు. వరుస సెలవులు రావడం, వాతావరణం అనుకూలంగా ఉండడంతో పండుగను వైభవంగా జరుపుకొనేందుకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ముమ్మర ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

చిన్నారులకు గాలిపటాల పంపిణీ

సదాశివనగర్, జనవరి 13: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో చిన్నారులకు గ్లోబల్ యూత్ అధ్యక్షుడు మహమూద్ గాలిపటాలను శనివారం పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా పది సంవత్సరాల నుంచి గ్రామంలోని పేద చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఎంకపల్లి రాజేందర్ యాదవ్, ఆకుల లింగం, షకీల్, ఫిరోజ్, మంగలి వేణు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక

తేది 04-01-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ మహమ్మద్ తాహెర్ తండ్రి మాలిక్ మహమ్మద్ వహీద్ ని॥ కామారెడ్డి గారు తన స్వంత భూమి సర్వే నం.91/2 రక్బా ఎ. 0-12 గు॥ 94/1 రక్బా ఎ. 0-17 గు॥ 93/4బి రక్బా ఎ. 0-12 గు॥ స.నెం. 95 రక్బా ఎ. 2-03 గు॥ మొత్తం రక్బా ఎ 3-04 గు॥ లేదా 15,004 చ॥గ॥లు నాలా మార్పిడి నంబరు ఎ/1399/2019, ఎ/1688/2019 ఆర్.డి.ఓ. కామారెడ్డి ద్వారా జారీ చేయబడిన, సరంపల్లి గ్రామము, కామారెడ్డి మండలం మరియు జిల్లాలో గల వ్యవసాయేతర భూమి విషయంలో శ్రీ అమర్ అబ్దుల్లా తండ్రి అబ్దుల్లా బిన్ హసన్ ని॥ కామారెడ్డి గారితో విక్రయ ఒప్పంద పత్రము మరియు అవగాహన తాఖీదు తేది **18-09-2021 (Agreement of Sale Cum Mou Dt. 18-09-2021)** ద్వారా చేసుకున్న ఒప్పందము మరియు తదనుబంధ నియమములు శ్రీ అమర్ అబ్దుల్లా గారు ఉల్లంఘించి నందువల్ల పైన పేర్కొన్న ఒప్పంద పత్రము తేది 18-09-2021 ను, నా క్లయింట్ చట్టపరమైన నోటీసు తేది 24-05-2023 ద్వారా సదరు కొనుగోలుదారుకు యిచ్చి, సదరు ఒప్పంద పత్రమును రద్దు పరచడం అయినది. కావున పై భూమిపై శ్రీ అమర్ అబ్దుల్లా గార్కి ఎలాంటి హక్కులు గాని, అధికారం గాని లేవు అని తెల్పుచున్నాను. అందువలన, సదరు వ్యక్తితో, నా క్లయింట్‌కు చెందిన పై భూమి విషయంలో ఎలాంటి ఒప్పందాలు, లావాదేవీలు జరిపిన యెడల అవి చెల్లనేరవని గ్రహించగలరు. ఒకవేళ ఈ ప్రకటనను విస్మరించి ఏ వ్యక్తి గాని, సంస్థ గాని నా క్లయింట్ స్వాధీనంలో నున్న భూమి/స్థలము యందు ఏదైనా విక్రయ ఒప్పంద లావాదేవీలు జరిపినచో, అట్టి దానికి వారే పూర్తి బాధ్యులు కాగలరు మరియు నా క్లయింట్ తీసుకునే తదుపరి చట్టపరమైన చర్యలను ఎదుర్కొనవలసి ఉంటుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

వ్యవసాయేతర భూమి వివరములు

వ్యవసాయేతర భూమి మొత్తం రక్బా ఎ. 3-04 గు॥లు లేదా 15,004 చ॥గ॥లు సర్వే నంబర్లు 91/2, 94/1, 93/4బి, 95 (నాలామార్పిడి నెం. ఎ/1399/2019, ఎ/1688/2019 రెవెన్యూ డివిజనల్ అధికారి కామారెడ్డి గారి ద్వారా ఆమోదం తెలుపబడినది)

హద్దులు

ఉత్తరము : 80-0 ఫీట్ల రాష్ట్ర రోడ్డు సరంపల్లి వైపు వెళ్లే మార్గము
దక్షిణము: శ్రీ ఎ. రాజయ్య, శ్రీ ఎ. బాపురాజు, శ్రీ ఎ. నర్సయ్య, రాములు, సిద్ధిరాములు గార్లకు చెందిన భూమి
తూర్పు : 200-0 ఫీట్ల జాతీయ రహదారి
పడమర : శ్రీ ఎ. రవి, శ్రీ ఎ. లింగం, శ్రీ పి. సుధాకర్, చిన్న నర్సయ్య, లక్ష్మి, గార్లకు చెందిన భూమి, సరంపల్లి గ్రామ శివారు, కామారెడ్డి మండలం మరియు జిల్లాలో గలదు.

సం/- కె. మాణిక్‌రావు, న్యాయవాది
ఇం.నం. 5-5-254, వివేకానంద కాలనీ, కామారెడ్డి జిల్లా
సెల్: 9440170700

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సమ్మేళనానికి హాజరైన 1980-82 బ్యాచ్ ఇంటర్ విద్యార్థులు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 13: ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980-82 సంవత్సరపు ఇంటర్మీడియెట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు వహీద్, జనార్దన్, రషీద్, రామచందర్, సత్యనారాయణ, రాములును సమ్మేళనానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఇంటర్ చదువుకున్న మిత్రులు 70 మంది హాజరై ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడిగా గడిపారు. రంజన్, రతన్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, ఎన్ఎస్ఎల్ మూర్తి, చౌదరి బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు భరతనాట్య ప్రదర్శన

భిక్కనూరు, జనవరి 13: భిక్కనూరు మండలం కేంద్రంలోని శ్రీ సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భరతనాట్య ప్రదర్శన సాయంత్రం 6.30 నిమిషాలకు చేపడుతున్నట్లు ఆలయ ఈవో శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామివారి పుష్కరిణి వద్ద శ్రీశంకరానంద స్వామి కళాక్షేత్రం ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆనంద శంకర జయంత్ నేతృత్వంలో నాట్య ప్రదర్శన ఇవ్వనున్నారు.

వాహనాల తనిఖీ

పిట్లం, జనవరి 13: వాహనదారులు తమ వెంట డ్రువపత్రాలను ఉంచుకోవాలని ఎస్సై విజయ్‌కొండ అన్నారు. ఆయన శనివారం మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆయన వెంట ఏఎస్సై లింబాద్రి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నెలాఖరులోపు బియ్యం అప్పగించాలి

రైస్‌మిల్లర్లకు అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ఆదేశం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 13: ఈనెలాఖరులోపు కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను అప్పగించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్..రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం ఆయన ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గ్రామంలోని శివగణేశ్ ఇండస్ట్రీస్, తిమ్మారెడ్డి గ్రామంలోని యునిఫైడ్ ఇండస్ట్రీస్, మల్లయ్యపల్లిలోని భవానీ ఇండస్ట్రీస్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం ఎంత, ఇప్పటివరకు ఎంత బియ్యం వచ్చింది, ఇంకా ఎంత రావాలి తదితర విషయాలను పరిశీలించారు. గడువులోపు తప్పనిసరిగా మిగతా బియ్యం అప్పగించాలని రైస్‌మిల్లర్లకు సూచించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్ గ్రామంలో ఉన్న రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఎన్‌ఫోర్స్‌మెంట్ నాయబ్ తహసీల్దార్ సురేశ్, రైస్‌మిల్లర్లు తదితరులున్నారు.

అన్నాసాగర్‌లోని శివగణేశ్ ఇండస్ట్రీస్‌లో బియ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

హనుమాన్ ఆలయంలో పూజలు

పిట్లం, జనవరి 13: మండలంలోని పోతిరెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి చందనాభిషేకం, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాభివృద్ధికి విరాళాలు అందజేసిన దాతలను ఆలయ కమిటీ నిర్వాహకులు తేజస్వామి సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, JABBAR, R/o. H.No. 3-95/1, Gudi Thanda, Yacharam, Sadashiva Nagar, Kamareddy-503 114, TS. Changed My Name to BANOTH JABBAR, S/o. Sakkaram.
NT-319334

CHANGE OF NAME

★I, KOYYALA VIJAYKUMAR, R/o. H.No. 8-100, Narsingpally, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to KOYYALA VIJAYKUMAR GOUD, S/o. Koyyala Gangadhar.
NT-319334

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాలించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.